

శక్తి యాప్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న బృందం

శ్రీకాకుళం సిటీ : శక్తి యాప్ మహిళలకు అభయ అస్త్రంగా పని చేస్తుందని శక్తి బృందాల సిబ్బంది అన్నారు. ఎస్‌పి ఆదేశాల మేరకు శక్తి బృందం బుధవారం నగరంలోని పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళా విద్యార్థులకు అవగాహన కల్పించారు. డయల్ 112, యాప్‌లోని ఎస్ఒఎస్ బటన్ ద్వారా ఆపద సమయంలో ఉపయోగించుకోవాచ్చుని అన్నారు. శక్తి యాప్ ద్వారా లభిస్తున్న సేవలు, పోలీసు వారిని సంప్రదించాల్సిన వివరాలు ఉంటాయని వివరించారు. మీ ఫోన్‌లో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో పోలీసుల తక్షణ సహాయం పొందాలని సూచించారు.



ఐదు లక్షల మొక్కలు నాటాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో గురువారం ఒక్కరోజే ఐదు లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ప్రకృతిని పరిరక్షించేందుకు ఒక్కరోజే ఒక పెద్ద హరిత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతిశాఖ, ప్రతి మండలానికీ స్పష్టమైన లక్ష్యాలు ఉన్నాయి. సహకరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీశాఖకు 1.5 లక్షల కాజూరీన మొక్కలు, సచివాలయ సిబ్బందికి లక్ష మొక్కలు, జిల్లా పంచాయతీ అధికారి శాఖకు 90 వేలు మొక్కలు, ఐసిడిఎస్ ప్రతి అంగన్‌వాడీలో కనీసం 10 మొక్కలు, డ్వామా సిబ్బందికి 2.50 లక్షల మొక్కలు, ఇతర శాఖలకు మరో 50 వేల మొక్కలు నాటాలని లక్ష్యాలు నిర్దేశించారు. అటవీశాఖ, ఉద్యానవనశాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి కీలక విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములై విజయవంతం చేయడానికి తోడ్పడాలని కోరారు. ఒక్కరోజే పచ్చదనం కోసం ఒక పెద్ద అడుగు నినాదంతో ఈ కార్యాచరణ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమం జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించడంలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

'సుఖీభవ'కు రెవెన్యూ చిక్కులు

- జిల్లాలో 5,87,444 మంది రైతుల వివరాలు పరిశీలన
- రికార్డులు సక్రమంగా లేక 43,860 రికార్డులు తిరస్కరణ
- మరో 13,153 మంది వివరాలు పెండింగ్
- జాబితాల పరిశీలనకు ఈ నెల 12 వరకు గడువు పెంపు



అన్నదాత సుఖీభవ అందరికీ అందడం సందేహాంగానే ఉంది. సాంకేతిక సమస్యలు, రెవెన్యూ చిక్కులు ఎదురవ్వడంతో వేలాది మంది రైతుల వివరాలు పెండింగ్‌లో పెట్టారు. గత వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన భూ సమగ్ర సర్వే సందర్భంగా అనేక భూ సమస్యలు తలెత్తాయి. అవి ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండటంలో సుఖీభవ దరఖాస్తు చేసేందుకు ఆటంకంగా మారింది. ప్రధానంగా జయింట్ ఎల్‌పిఎం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్)లు, ఆధార్ అనుసంధానంలో తప్పిదాలు, మ్యుటేషన్లు, మృతుల పేర్లతో భూమి ఉండటం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

అన్నదాత సుఖీభవకు జిల్లాలో అధికారులు 5,87,444 మందికి రైతుల భూ రికార్డులను పరిశీలించారు. వాటిలో గ్రామ వ్యవసాయ సహాయకులు (విఎఎ) తమ పరిధిలోని అంశాల మేరకు 4,58,351 రికార్డులను అప్రూవల్ చేశారు. 72,827 వివరాలను మండల వ్యవసాయశాఖ అధికారులకు పంపారు. 43,860 మంది రైతుల వివరాలను తిరస్కరించారు. 13,153 మంది రైతుల రికార్డులను తిరస్కరించారు. తర్వాత మండల స్థాయిలో విఎఎలు అప్రూవల్ చేసిన రికార్డులను వ్యవసాయశాఖ అధికారులు స్క్రుటినీ చేశారు. ఆమోదం పొందిన 4,58,351 రికార్డులను పరిశీలించి వాటిలో 4,52,389 రికార్డులకు అప్రూవల్ చేశారు. 47 మంది రైతుల రికార్డులను తిరస్కరించారు. 5,915 మంది రైతులు వివరాలను పెండింగ్‌లో ఉంచారు. తహశీల్దార్ పరిశీలనకు వెళ్లిన 73, 345 రికార్డుల్లో 518 రైతుల రికార్డులకు ఆమోదం తెలిపారు. 205 మంది రైతుల వివరాలను తిరస్కరించగా, 72, 622 మంది రైతుల వివరాలను పెండింగ్‌లో ఉంచారు.

ఆర్‌టిజిఎస్‌లో వడపోత తర్వాత తేలనున్న అర్హులు

జిల్లాస్థాయిలో పరిశీలన పూర్తయిన వెబ్‌ల్యాండ్ వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. అక్కడ నుంచి ఆర్‌టిజిఎస్ (రియల్ టైం గవర్నెనెస్ సిస్టమ్)కు పంపుతారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆధార్ అనుసంధానంగా ఉన్న అనర్హులను గుర్తించి తుది జాబితాను మళ్లీ రైతు సేవా కేంద్రాలకు పంపుతారు. అందులోని లబ్ధిదారులందరితో తప్పనిసరిగా ఈకేవైసీ చేయిస్తారు. ఆ ప్రక్రియలో అప్పటికీ ఎవరైనా అనర్హులు నమోదై ఉంటే గుర్తిస్తారు. ఈ ప్రక్రియలన్నీ పూర్తయిన తర్వాత అర్హుల జాబితాను ప్రకటించనున్నారు.

ఈ నెల 12 వరకు పొడిగింపు

అన్నదాతకు సుఖీభవ కింద అందించనున్న సాయానికి సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకనుగుణంగా అధికారులు కసరత్తు సాగిస్తున్నారు. వ్యవసాయశాఖ కమిషనరేట్ నుంచి వచ్చిన వెబ్‌ల్యాండ్ డేటాను విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో పాటు మండల వ్యవసాయశాఖ అధికారుల లాగిన్‌లకు పంపారు. వెబ్‌ల్యాండ్‌లో సర్వే నంబర్లు, రైతు పేరు, విస్తీర్ణం కచ్చితంగా ఉన్నదీ లేనిదీ రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించి ఏవో లాగిన్‌కు పంపారు. ఆ తర్వాత జిల్లా వ్యవసాయశాఖ అధికారికి పరిశీలించారు. చేస్తారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అనర్హులను గుర్తించి జాబితా నుంచి తొలగించారు. మృతులు, ఉద్యోగులు ప్రభుత్వ ఫించన్ పొందేవారు, ఆదాయపు పన్ను చెల్లించే వారి వివరాలన్నీ వెబ్‌ల్యాండ్‌కు అనుసంధానం చేసి తొలగించారు. వ్యవసాయ, రెవెన్యూశాఖలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 658 రైతు సేవా కేంద్రాల్లో ప్రస్తుతం ఈ ప్రక్రియ చేపట్టారు. డేటా పరిశీలనకు గత నెల 20వ వరకు గడువు ఇచ్చినా రికార్డుల పరిశీలనకు ఈ నెల 12 వరకు పొడిగించినట్లు తెలిసింది.

మూడు విడతలుగా సాయం

టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన 'అన్నదాత సుఖీభవ' కింద అర్హులైన రైతులకు ఏడాదికి సాగు ఖర్చుల కోసం రూ.20 వేలు ఆర్థికసాయం అందించనుంది. ఈ సాయాన్ని ప్రధానమంత్రి కిసాన్ యోజన మాదిరిగానే మూడు విడతలుగా ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. పిఎం కిసాన్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు చొప్పున మూడు విడతలుగా ఏడాదికి రూ.6 వేలు సాయం అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6 వేలుకు మరో రూ.14 వేలు కలిపి రూ.20 వేలు మొత్తాన్ని ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెప్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయాన్ని కూడా మూడు విడతలుగానే అందించనుంది.


సమస్యలు వివరిస్తున్న నిర్వాసితులు

'ఆఫ్‌షోర్' నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే గోవిందరావు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని చీపురుపల్లి ఆఫ్‌షోర్ నిర్వాసితుల రిలే నిరాహారదీక్షలు బుధవారానికి 14 రోజుకు చేరుకుంది. ఈ శిబిరానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టెక్కలి ఎం.కృష్ణమూర్తి బుధవారం శిబిరాన్ని సందర్శించారు అనంతరం స్థానిక సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆఫ్‌షోర్ ప్రాజెక్టు వల్ల చాలా గ్రామాలకు సాగునీరు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్వరితగతిన ప్రాజెక్టును పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో మాట్లాడుతానని అన్నారు. నిర్వాసిత కమిటీతో చర్చించి సమస్యలు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితులు చేపడుతున్న న్యాయమైన పోరాటానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు తన పరిధిలోని సమస్యలన్నీ సర్వే చేయించి కలెక్టర్‌కు సమగ్రమైన నివేదిక అందజేస్తామని హామీఇచ్చారు. నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరావు సింహాచలం మాట్లాడుతూ సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలు 18 ఏళ్ల గా ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో అన్యాయమన్నారు. అర్హులైన యువతీ యువకులకు యూత్ ప్యాకేజీ అందజేయాలన్నారు. కట్ ఆఫ్ డేట్ పెంచాలన్నారు. అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. డీ పట్టా భూములకు పరిహారం చెల్లించాలన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కలిపించాలని డిమాండ్ చేశారు. సోషల్ ఎకనామిక్ సర్వేల్లో తప్పిపోయిన కుటుంబాలను రీ సర్వే చేసి పరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సింహాచలం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాసిత కమిటీ నాయకులు దొర విజయ్ కుమార్, ధర్మాన మాధవరావు, కవిటి శోభన్‌బాబు, కురమాన ఆదినారాయణ, నందిగాము ఉమాశంకర్, తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, మాజీ ఎంపిపి సలాన మోహనరావు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం బలోపేతానికి చర్యలు

పాతపట్నం: ప్రకృతి వ్యవసాయం బలోపేతానికి కృషి చేస్తున్నామని ప్రకృతి జిల్లా వ్యవసాయ అధికారి పూజారి సత్యనారాయణ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, ఎపి ఎంసిఎఫ్ సిబ్బందికి జిల్లా స్థాయిలో మూడు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతితి వ్యవసాయంలో చేసే ద్రవ, ఘన జీవామృతం వివిధ రకాల జీవ వైవిద్యం, తయారు చేయడం విధానం గురించి వివరించారు. తొలిరోజు ఇవిహెచ్.విజయకుమార్, కమిషనర్ ఢిల్లీరావు, స్పెషల్ మండలం కమిషనర్ రాజశేఖర్ జూమ్ మీటింగ్‌లో ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ప్రకతి వ్యవసాయ మోడల్స్ వంటి అంశాలపై శిక్షణఇచ్చారు. సమావేశంలో రీజనల్ ఆఫీసర్ హేమసుందర్, వ్యవసాయ సంబంధిత ఎడి లింగాల మధుబాబు, మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

12న జాబ్‌మేళా

పలాస : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన 12న సూర్యతేజ జూనియర్ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాబ్‌మేళా పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని సూచించారు. ఉదయం 9 నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో డాక్టర్ రెడ్డీస్, టిఎఒ డిజిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దివిస్, హెట్రో, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్ వంటి పలు బహుళ జాతి కంపెనీలతో పాటు 15 ప్రయివేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. 800 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు వివరించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిఫార్మసీ చదివి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్న నిరుద్యోగులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9908590730, 6301045132 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, మల్లా శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, బి.నాగరాజు, ఎం.నరేంద్ర, చిన్ని ఎస్.నవీన్ పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు

ఎమ్మెల్యే రమణమూర్తి


సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ప్రతి ఎకరాకూ సాగునీరు అందించే దిశగా వంశధార అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. నరసన్నపేట మండలం ఆర్‌అండ్‌బి గెస్టు హౌస్‌లో వంశధార అధికారులు నీటి సంఘాల అధ్యక్షులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశధార కాలువలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటి మరమ్మతుల సమస్యలపై వివరాలు తనకు తెలియజేసినట్లయితే సాధ్యమైనంతవరకు నిధులు సమకూర్చి వాటిని పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నరసన్నపేట, పోలాకి, మేఘావరం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కోరాడ నాగరాజు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ముగిసిన తైక్వాండో శిక్షణ శిబిరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం టౌన్ హాల్ వేదికగా నెలరోజుల పాటు నిర్వహించిన వేసవి తైక్వాండో క్రీడా శిక్షణా శిబిరం సోమవారంతో ముగిసింది. రెండు పూటల సాగిన తైక్వాండో శిక్షణలో బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించగా టౌన్ హాల్ వేదికగా తైక్వాండో శిక్షణా శిబిరాన్ని మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ కోచ్ మజ్జి గౌతమ్ పర్యవేక్షణలో శిక్షణను అందజేశారు. ఈ శిక్షణలో బాలురు, బాలికలు తైక్వాండో క్రీడకు సంబందించిన మెళకువలను నేర్చుకున్నారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరం ముగిసినప్పటికీ టౌన్ హాల్ వేదికగా ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరంతర శిక్షణ కొనసాగుతూనే ఉంటుందని కోచ్ మజ్జి గౌతమ్ తెలిపారు.


శిక్షణ ఇస్తున్న గౌతమ్

బాబు షూరిటీ... మోసం గ్యారంటీ

జిల్లాలో 'వెన్నుపోటు' కార్యక్రమం - పాల్గొన్న వైసిపి నాయకులు


టెక్కలి రూరల్ : ర్యాలీలో పాల్గొన్న సీతారాం


ఇచ్ఛాపురం : వినతిపత్రం అందజేస్తున్న రవిబాబు, కృష్ణదాస్

ఇచ్ఛాపురం : కూటమి ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని వైసిపి పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు కుంభ రవిబాబు, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ హెచ్చరించారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా దాసాన్నపేట కూడలి నుంచి వందల మంది కార్యకర్తలు ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం డిటి శ్రీహరిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వర్ణమణి, నరేంద్ర యాదవ్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, నర్తు ప్రేమ్‌కుమార్, కాళ్ల సత్యం పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ హామీలకు తిలోదకాలిచ్చి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నందని వైసిపి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం అన్నారు. టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యాన బుధవారం వెన్నుపోటు నిరసన ర్యాలీ స్థానిక వైఎస్ఆర్ కూడలి నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు చేపట్టారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల నినాదాలతో టెక్కలి హెరెత్తించారు. అనంతరం ఆర్‌డిఒ ఎం.కృష్ణమూరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అలాగే వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

పలాస : మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యాన వెన్నుపోటు దినంలో భాగంగా పలాసలో ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గ వైఎస్ఆర్ విగ్రహం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు కాశీబుగ్గ వైఎస్ఆర్ స్కేర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావు, శిష్టు గోపి, ఉంగ సాయి, పైల చిట్టి, బోర బుజ్జి, దువ్వాడ మధుకేశ్వరరావు, అంబటి ఆనంద్, గుజ్జ జోగారావు, దానయ్య, పి.విసతీష్, పి.హరి, దువ్వాడ రవి, బమ్మిడి సంతోష్ పాల్గొన్నారు.

పాతపట్నం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యాన వెన్నుపోటు దినం సందర్భంగా పంచాయతీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ వైసిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కిరణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

నరసన్నపేట: వైసిపి నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యాన వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

కోటబొమ్మాళి: వెన్నుపోటు దినంలో పాల్గొని విజయవంతం చేసిన కార్యకర్తలకు వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని అన్నారు.

రణస్థలం: పండగ కాదు ఈ ప్రభుత్వం సుద్ద దండగని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం మోస పూరిత హామీలను నిరసిస్తూ రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతమైంది. వెన్నుపోటు దినం ర్యాలీని జెఆర్‌పురం రిలయన్స్ మార్ట్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి తహశీల్దార్ ఎన్.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఎంపిపిలు, వైసిపి మండల అధ్యక్షులు, వైస్ ఎంపిపిలు, జిల్లా అనుబంధ అధ్యక్షులు, జడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: అలవి కాని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలకు సిఎం చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. వన్వే జంక్షన్ వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పప్పల గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు బెండి గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, లోలుగు కాంతారావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశ్వరరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామ్, పొడుగు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: పట్టణంలో వైసిపి నాయకులు వెన్నుపోటు దినం నిర్వహించారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ ముందుకు సాగింది. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలకు భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మెంటాడ వెంకట స్వరూప్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సర్ ఎంవి పద్మావతి, అందవరపు సూరిబాబు, అంబటి శ్రీనివాసరావు, గేదెల పురుషోత్తం పాల్గొన్నారు.

మాల యువత అభ్యున్నతే లక్ష్యం

చైర్మన్ విజయ్ కుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రంలోని మాల యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కమ్యూనిటీ స్టేక్‌హోల్డ‌లతో నిర్వహించిన పరస్పర కలయిక కార్యక్రమంలో పాల్గొని హామీ ఇచ్చారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి కోసం అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని యువతను కోరారు. జిల్లాల వారీగా సహజ, మానవ వనరులు, నైపుణ్యాలను గుర్తించి సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా రుణాల రికవరీపై దృష్టి సారించలేదని, సరైన సమాచారం, అవగాహన లోపం వల్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని సామాజిక తరగతి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. మాల యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దేలా కార్పొరేషన్ ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. మార్కెట్ విశ్లేషణ (మార్కెట్ ఎనాలిసిస్) చేసి, తగిన రంగాల్లో యూనిట్లు ఏర్పాటు చేయడానికి సూచనలు స్వీకరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కార్పొరేషన్‌లను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్‌సి కార్పొరేషన్ నిధులు దారి మళ్లాయని, రుణాల కోసం ఎదురుచూస్తున్న యువతకు గత వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న పలువురు మాల కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డెమ్మ, పలువురు అధికారులు, కార్పొరేషన్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయకుమార్

ఔరా... మామిడి

మండలంలోని భైరిపురానికి చెందిన రైతు బొర్ర కీర్తిరావు తోటలో దొరికిన కలెక్టర్ రకానికి చెందిన మామిడి కేజీ 1700 గ్రాములతో ఔరా... అనిపించింది. సాధారణంగా 100 గ్రాములు నుంచి 500 గ్రాముల మధ్య మామిడి కాయ బరువు ఉంటుంది. కానీ, ఇది సుమారు రెండు కేజీల వరకు బరువు తూగడం విశేషం. దీనిపై స్థానిక ఉద్యానశాఖ అధికారి పోలాకి మాధవీలతను సంప్రదించగా సాధారణంగా మల్గోవా, ఏనుగుతలకాయ రకాలకు చెందిన మామిడి కాయలు అర కేజీ నుంచి కేజీ వరకు వస్తాయి. కానీ, ఇక్కడ కలెక్టర్ రకానికి చెందిన మామిడి రావడం కొంత విశేషం. వాతావరణ మార్పులు, జన్యులోపాలతో మామిడి కాయ అధిక బరువు సంతరించుకుందని తెలిపారు.

- కవిటి, ప్రజాశక్తి





మాట్లాడుతున్న బాబూరావు

'మాజీ మంత్రికి తగ్గిన ఆదరణ'

పలాస: మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పలాస నియోజకవర్గంలో ఆదరణ తగ్గిందని ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తూ వైసిపి నాయకులు వెన్నుపోటు దినం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ సిఎం జగన్ తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచి ఆస్తులు దక్కించుకోవడంలో ఎవరు వెన్నుపోటు పొడిచారో, బాబాయ్‌ని గొడ్డలిపోటు పొడిచి, గుండెపోటని ప్రకటించి సంత కుటుంబానికే వెన్నుపోటు పొడిచిందెవరో ప్రజలందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. అప్పలరాజు తన అలవాటైన దుర్నీతినే నమ్ముకుని ఇంకా ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి నాయకులను హత్య చేసేందుకు బిహారీ గ్యాంగ్‌కు సుపారీ ఇచ్చిన వారితో పోలీస్‌స్టేషన్ ఎదైతే తిరిగి ధర్నాలు చేయడం, ప్రస్తుతం ర్యాలీలు చేయటం ఆయనకే చెల్లిందన్నారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గాలి కృష్ణారావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్ కుమార్, మల్లిపెద్ది నరేంద్ర(బబ్లు)(చిన్ని) పాల్గొన్నారు.

మాజీ మంత్రి వెలగ బెట్టిందేమిటి?

వజ్రపుకొత్తూరు: మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పలాస ప్రజలకు వెలగ బెట్టింది ఏమిటని మండల టిడిపి నాయకులు ప్రశ్నించారు. మండలంలోని సీతాపురంలో టిడిపి మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు ఆధ్వర్యాన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఏడాది కాలంలోనే రూ.518 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చినబాడం రైల్వే గేటు నిర్మాణం, ఆఫ్‌షోర్ రిజర్వాయరు, ఒంకులూరు గెడ్డ బ్రిడ్జ్, పూడిలంక ఉప్పుటేరుపై బ్రిడ్జి, నౌపడ నుంచి పూండి మీదుగా బెండిగేట్ వరకూ డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, గాడి అఖిల్, కొనారి కిరణ్‌మార్, వంక రామారావు, అర్సవెల్లి ఉమామహేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పోతన పల్లి సాంబమూర్తి, అంబటి రామకృష్ణ, అప్పోజీ, శాంతమూర్తి పాల్గొన్నారు.

గౌతు శిరీషకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

పలాస: ఎమ్మెల్యే గౌతు శిరీషకు అండమాన్‌కు చెందిన టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. అండమాన్ టిడిపి కార్యదర్శి బొడ్డు కాంతారావు, జాయింట్ సెక్రటరీ పోతనవల్లి దుష్యంత్, కార్యకర్త బొడ్డు పాపారావులు పలస చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఆమె అందిస్తున్న సేవలపై తెలుసుకొని కొనియాడారు. కార్యక్రమంలో పీరుకట్ల విఠల్‌రావు, కుత్తుమ లక్ష్మణకుమార్, మురిపింటి కుమారరాజా, పుచ్చ భాస్కరరావు, కుత్తుమ మాధవరావు, రాపాక పురుషోత్తం, కుత్తుమ ప్రకాష్, ప్రసాద్, రాము, కిక్కిరి ఢిల్లీరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

రణస్థలం: రణస్థలం మండల కేంద్రంలోని వైసిపి రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి పిన్నింటి సత్యం నాయుడు, ఎచ్చెర్ల అంబేద్కర్ యూనివర్సిటీ పీడీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు చిన్నారుల నుంచి విశేష ఆదరణ లభించింది. మే 7న విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రారంభించిన సమ్మర్ క్యాంప్‌లో సుమారుగా 40 మంది విద్యార్థులు వాలీబాల్ కోచింగ్ పొందారు. ముగింపు సందర్భంగా బుధవారం కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్స్‌ను అందించారు. ప్రతిరోజు గుడ్లు, హార్లిక్స్, అరటి పండ్లు, కొమ్ము శనగలు, ప్రతి ఒక్కరికి అందించారు. కొమనాపల్లి హరికృష్ణ, దుక్క రమణమూర్తి, నెమలిపురి బాలరాజు, రాజా పంతులు సాయి, పవన్, వాకర్స్ సభ్యులు సమ్మర్ క్యాంపును విజయవంతంగా నడిపించారు. వాలీబాల్ కోచింగ్ ఇచ్చిన కోచ్‌లు వెంకటరమణ, గణేష్‌లకు ఆర్థికసాయం అందించి ఘనంగా సన్మానించారు.

ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ వితరణ

శ్రీకాకుళం: మండలం సతివాడ గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగ విద్యార్థి దాసరి ఢిల్లేశ్వరరావుకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ వితరణగా నగరానికి చెందిన సుసరావు శ్రీలత, బొట్ట సాయికుమార్, ఎస్‌బిఐ అసోసియేట్ నల్ల గౌతమి, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ సమూహ దాతలు అందించిన సహకారంతో సోమవారం రెడ్‌క్రాస్ ప్రాంగణంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ సుమారు రూ.40 వేలు విలువగల ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను అందించటం హర్షణీయమని, రెడ్‌క్రాస్ ప్రతినిధి నంది ఉమా శంకర్ వాట్సాప్ స్టేటస్ ద్వారా స్పందించిన సేవకులకు ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో సుదర్శనరావు, డా.నిక్కు.అప్పన్న, లైన్సెక్లబ్ నూతన ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ, బాధిత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

నరసన్నపేట: పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సనపల నరసింహులు, కొన్న శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు సిపిఐ మండల మహాసభ బుధవారం నిర్వహించారు. ముందుగా మృతి చెందిన సిపిఐ నాయకులు, ప్రజాతంత్ర వాదులు, దేశ నాయకులకు సంతాప సూచికగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. గిరిజనులకు సాగునీరు, త్రాగునీరు, పక్కా రోడ్లు ఏర్పాటు చేసి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. జిల్లాలో అనేక మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇళ్లు లేని పేదవారికి పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నారాయణరావు, భాస్కర్, మధు, వసంతరావు, కిషోర్, అప్పన్న, చిన్నప్పుడు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. మండల కార్యదర్శిగా రుద్రాక్ష అరవింద్, సహాయ కార్యదర్శిగా భాస్కరరావు, కార్యవర్గ సభ్యులుగా తొమ్మిది మందిని ఎన్నుకున్నారు.

కనుమరుగవుతున్న కాలువలు

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులు
- ఆందోళన చెందుతున్న రైతులు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

పచ్చని పంట పొలాలకు సాగునీరు అందిస్తున్న కాలువలు ప్రస్తుతం కనుమరుగు అవుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.



రహదారి ఆక్రమణను వివరిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. పంట పొలాలకు సాగునీరు అందించాల్సిన కాలువలు సైతం ఆక్రమణకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు సాగుకు అవసరమైన కనీస సాగునీరు కూడా అందని పరిస్థితులు ఉన్నాయని, ముఖ్యంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తమ స్వలాభం కోసం పంట పొలాలకు సాగునీరు అందించే కాలువలను, చెరువులను సైతం కప్పేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని బహిరంగనే ఆరోపిస్తున్నారు. మండలంలోని తుడ్డలి గ్రామం వద్ద కొత్తగా రియల్‌ఎస్టేట్ వెలిసిందని, అయితే వ్యవసాయ భూమిగా ఉన్న స్థలం రియల్‌ఎస్టేట్‌గా మారడంతో పాటు కాలువను కప్పేయడంతో కింద ఉన్న భూములకు సాగునీరు అందే పరిస్థితి లేదని రైతులు పేర్కొన్నారు. అంతే కాకుండా మరోవైపు ప్రధాన కాలువ నీరు రాకుండా కాలువను పూర్తిగా కప్పేసారని, ఇదే విషయాన్ని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ స్థలంకు అనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంను వేరు చేసి అందులో కాలువ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అధికారులు వివరించినప్పటికీ ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కేవలం గ్రామానికి రాకపోకలు సాగిస్తున్న ప్రధాన రహదారి సైతం ఆక్రమణకు గురైందని గ్రామస్తులు వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపాటి వర్షం పడితే చాలు రియల్ ఎస్టేట్ భూమి నుంచి బురద మొత్తం రహదారిని ముంచేయడంతో రాకపోకలకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధం అవుతున్నామని, అయితే కాలువల ద్వారా సాగునీరు ప్రస్తుతం వచ్చే పరిస్థితి లేదని, ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ భూములు రియల్‌ఎస్టేట్‌గా మారడంతో దిగువ ఉన్న భూములకు సాగునీరు అందే పరిస్థితి కనుమరుగవుతుందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వలాభం కోసం కాలువలను, చెరువులను ఆక్రమించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు...

ఇదే విషయాన్ని తాము రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించుకోవడం జరిగిందని, పంట పొలాలకు సాగునీరు అందించే కాలువలను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని వివరించినప్పటికీ అధికారులు పట్టించు కోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కాలువలను ఏర్పాటు చేసి తద్వారా పంట పొలాలకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

సాగునీరు అందేదెలా...



రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువలను కప్పేస్తే తమ పంట పొలాలకు సాగునీరు ఎలా అందుతుంది. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న తమకు సాగునీరు కూడా అందని పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు చర్యలు చేపట్టి దిగువ ప్రాంతంలో ఉన్న భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలి.

- డి. జగ్గునాయుడు, రైతు, తుడ్డలి

రహదారిని మింగేశారు...



రియల్ ఎస్టేట్ వ్యాపారులు రహదారిని కప్పేశారు. ప్రస్తుతం చిన్నపాటి వర్షం వస్తే రియల్ ఎస్టేట్ ప్రాంతంలో ఉన్న బురద అంతా రహదారిపైకి రావడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

- చింత కృష్ణ, తుడ్డలి

రైతులు కొత్త విధానాలు అవలంబించాలి



ఆమదాలవలస : వరి విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

రైతులు సాగులో కొత్త విధానాలను అవలంభించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని దూసిపేటలో వికసిత సంకల్ప అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఖరీఫ్ పంటలకు రాయితీపై రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొత్త వంగడాలను వాడుతూ సాగులో మెలకువలను పాటిస్తే సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకం, వాటి వినియోగం ద్వారా రైతులకు కలిగే లాభాలను తెలిపారు. డ్రోన్ ఖరీదు రూ.10 లక్షలుకాగా రూ.5 లక్షలు రైతు చెల్లిస్తే మరో రూ.5 లక్షలు రుణంగా మంజూరు చేసి డ్రోన్‌ను రైతుకు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు డ్రోన్లు కొనుగోలుపై ఆసక్తి చూపాలన్నారు. రైతులు వ్యవసాయంలో పాత విధానాలను విడిచిపెట్టి కొత్త యాంత్రీకరణ పద్ధతులపై దృష్టి పెడితే మంచి దిగుబడులు సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో కెవికె కో-ఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ ఎడి బగ్గు రజిని, ఎఒ మెట్ట మోహనరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, దూసి నీటి సంఘం అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి అప్పలనాయుడు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: నేల ఆరోగ్యంతోనే పంటల దిగుబడి అధికంగా సాధించవచ్చునని వ్యవసాయ పరిశోధన స్థానం మత్తిక శాస్త్రవేత్త డాక్టర్ సంధ్యారాణి అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని పెద్దపాలెంలో కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయశాఖ సంయుక్తంగా ఖరీఫ్ ముందస్తు ప్రణాళికపై వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎరువులు, యాజమాన్యం, పచ్చిరొట్ట ఎరువులు ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్త శైలజ, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ, సర్పంచ్ గురువు నాయుడు, గ్రామ పెద్దలు కృష్ణారావు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



పోలాకి : డ్రోన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

పోలాకి: రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రోన్ యంత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.9.80 లక్షలు విలువైన డ్రోన్ యంత్రం అతి తక్కువ ధరకే రైతులకు అందిస్తామని తెలియజేశారు. రూ.7.84 లక్షలు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి సంఘాన్ని ఏర్పాటు చేసు కోగలిగితే ఈ అవకాశం వారికి లభిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, రైతులు పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

పర్లాకిమిడి : గజపతి జిల్లా కాశీనగర్ సమితి సియాలి పంచాయతీ కర్ణిభద్ర వద్ద బుధవారం బైక్ అదుపు తప్పి బోల్తా పడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆంధ్రా రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా నివగాంకు చెందిన సొండి చంటి, ప్రశాంత్, నాగవంశీలు ద్విచక్ర వాహనంపై రాయగడ జిల్లా గుణుపూర్ వివాహానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కర్ణిభద్ర వద్ద అదుపు తప్పడంతో ముగ్గురు గాయపడ్డాడు. అందులో చంటి తీవ్రంగా గాయపడ్డాడు. వారిని కాశీనగర్ సమూహ ఆస్పత్రికి తరలించగా, వారికి ప్రథమ చికిత్స చేసిన చేశారు. అక్కడి నుంచి పర్లాకిమిడి సమూహ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కాశీనగర్ ఐఐసి సునీల్ బెహరా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న మ్యాజిక్ షో

లావేరు: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా లావేరు శాఖా గ్రంథాలయంలో బుధవారం శ్రీకాకుళం పట్టణానికి చెందిన మలిపెద్ది దేవేంద్ర ప్రసాద్ చేసిన మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. కాగితాలను రూపాయి నోట్లుగా మార్చడం, రుమాలను పువ్వులుగా మార్చడం, చిన్న గుడ్డ ముక్కను లాటీగా మార్చడం, రుమాలను జాతీయ జెండాగా మార్చడంతో పాటు మరో 30 ఐటమ్స్ చేసి చూపించారు. వాటిని చూసినంత సేపు విద్యార్థులు ఆనందపడ్డారు. అనంతరం మాట్లాడే బొమ్మతో యోగాసనాలపై మాట్లాడించారు. అనంతరం గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, యోగా శిక్షకులు కోరాడ వాసుదేవరావు, పప్పు మల్లేశ్వరరావులు ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు టి. వీరభద్రుడు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా సాధన

శ్రీకాకుళం సిటీ : యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం 80 అడుగుల రోడ్డులో ఉదయం ఏడు గంటల నుంచి 8 గంటల వరకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యాలయ అధికారులు, సిబ్బంది, సభ్యులు హాజరయ్యారు. సాధారణ వ్యాయామాలతో ప్రారంభించి ఆసనాలు వేసి యోగా కార్యక్రమం నిర్వహించారు.

ఇచ్ఛాపురం : యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు బుధవారం యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులను ఎంఇఒ-2 విశ్వనాథం ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజక వర్గ యోగాంధ్రప్రదేశ్ రిసోర్స్ పర్సన్ కె.పద్మనాభరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంటకాలు రుచిగా ఉండాలి

పాతపట్నం: మండలంలోని అన్ని పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కుక్ కమ్ హెల్పర్స్ ఒక రోజు పునశ్చరణ శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించారు. 65 మంది కుక్ కమ్ హెల్పర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ సి.హెచ్. తిరుమల చైతన్య మధ్యాహ్న భోజన పథకం లక్ష్యాలు, పరిశుభ్రత, మెనూ గురించి సవివరంగా తెలియజేశారు. కుక్ కమ్ హెల్పర్స్ తయారు చేసిన ప్రత్యేక వంటకాలు ప్రదర్శించారు. హెచ్ఎం ఎస్.వైకుంఠరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పి.కృష్ణారావు, ఉపాధ్యాయులు సారిక రామారావు పాల్గొని న్యూట్రిగార్డెన్స్ ఆవశ్యకతను తెలియజేశారు.

నందిగాం : మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఇఒలు జి.నరసింహులు, ఎ. చిన్నారావులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. కిచెన్ గార్డెన్‌లో నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

బిఇడి సెమిస్టర్ ఫలితాలు విడుదల

శ్రీకాకుళం సిటీ: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో బిఇడి మూడో సెమిస్టర్ ఫలితాలు బుధవారం విడుదల చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.ఉదయ్‌భాస్కర్ చెప్పారు. పరీక్షకు 1036 మంది హాజరుకాగా, 944 మంది ఉత్తీర్ణత సాధించారు. 91.12 శాతం ఫలితాలు విడుదలయ్యాయి.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు : మండలంలోని మెట్టూరు బిట్-3 ఇరపడులో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బుధవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులకు. రోగులకు నేత్రాలను పరీక్షించారు. ఇందులో 25 మందిని నేత్ర ఆపరేషన్‌కు ఎంపికైనట్లు వైద్యులు తెలిపారు. వీరిని శ్రీకాకుళం సర్వజనాస్పత్రికి బస్సుద్వారా తరలించామని సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని 33/11 కె.వి పార్వతీశంపేట సబ్-స్టేషన్ పరిధిలో 11కెవి వెంకయ్యపేట ఫీడర్ పరిధిలో మరమ్మతులు, చెట్టు కొమ్మలు తొలగించుట కారణంగా ఈ నెల 6న శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట, ఎపి టిడ్కో, చంద్ర హర్ష ఆక్వా, కెజిబివి స్కూల్, ఆర్ఆర్ గ్రానైట్ తదితర ప్రాంతాలకు అలాగే రూరల్ పరిధిలో మండాది బ్రిక్, అక్కులపేట సంత, కొత్తవలస, చిన్న జొన్నవలస, పెద్ద జొన్నవలస, కట్యాచార్యులపేట, దన్నానపేట, సైలాడ, కుమ్మరిపేట ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. అలాగే ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు కలివరం, దూసిపేట, తమ్మయ్యపేట, కొర్లకోట, చీమలవలస, నెల్లిపర్తి, వెదుళ్ల వలస, బొబ్బిలి పేట, చింతలపేట గ్రామాలకు సరఫరా నిలిపివేయబడునని, ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

శ్రీకాకుళం: నగరంలోని పిఎన్ కాలనీ సెక్షన్ పరిధిలో 11 కెవి ఫీడర్ పరిధిలో లైన్ మరమ్మతులు చేపట్టనున్నందున పిఎన్ కాలనీ, కిమ్స్ ఆస్పత్రి రోడ్డు తదితర ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థుల మానసిక పరిణతికి వేసవి శిబిరాలు



ప్రశంసాపత్రంతో విద్యార్థులు

ప్రజాశక్తి- రణస్థలం

విద్యార్థుల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక బావోద్వేగాల పరిణితికి ఈ వేసవి శిబిరం ఎంతగానో దోహదం చేస్తుందని జిల్లా ఉద్యానవన అధికారి రత్నాల వరప్రసాద్ అన్నారు. రణస్థలం మండలం కోష్ట పంచాయతీలో మహిళా పోలీస్ బమ్మిడి అమ్మోజీ నిర్వహించిన ఎ1 బాల వికాస్ వేసవి శిక్షణ శిబిరం బుధవారం ముగింపులో ఆయన పాల్గొన్నారు. ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించేలా ప్రత్యేక ప్రణాళికతో 33 రోజులు శిక్షణ ఇచ్చిన అమ్మోజీని ప్రశంసించారు. పిల్లల అభివృద్ధికి ఈ శిబిరాలు ఒక వరం లాంటివన్నారు. జెఆర్‌పురం సిఐ ఎం.అవతారం విద్యార్థులను అభినందించారు. ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలు, యోగ, ప్రాణాయామము రోజూ సాధన చేస్తూ ఉన్నతమైన లక్ష్యాల దిశగా విద్యార్థులు సాగాలని సూచించారు. జెఆర్‌పురం ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకురాలు అమ్మోజీని డిహెచ్ఒ, ఎంపిడిఒ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ విజయేంద్ర, త్రివేణి దంపతులు, హరికృష్ణ, గుప్తా, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. డిహెచ్ఒ వరప్రసాద్ చేతులమీదుగా విద్యార్థులకు వశిష్ట ఇంగ్లీష్ మెటీరియల్, ప్రశంసాపత్రాన్నా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిసిని జగన్నాథం నాయుడు, ఎంపిటిసి అసిరి నాయుడు, మాజీ ఎంపిటిసి పిసిని అప్పడు దొర, లావేరు మహిళా పోలీస్ భారతి, ఎస్‌బిఐ ఉద్యోగి రేవతి, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్, అప్పలరాజు వెన్నుపోటు దారులే



హెంబాబు చౌదరి

ప్రజాశక్తి -వజ్రపుకొత్తూరు

మాజీ సిఎం జగన్‌ని అప్పలరాజుని మించిన వెన్నుపోటుదారులు ఈ రాష్ట్రంలో ఎవరూ లేరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు టిడిపి క్లస్టర్ కన్వీనర్ దువ్వాడ హేంబాబు చౌదరి అన్నారు, మండలంలోని చినబంకలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. జగన్ అనే వ్యక్తి ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను మభ్యపెట్టి రాష్ట్ర భవిష్యత్‌ను నాశనం చేశారని అన్నారు. రూ.లక్షల కోట్లు దోచుకొని రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఇసుక, లిక్కర్ గంజాయ్ వ్యాపారం చేయించి ప్రజల ఆర్థిక భవిష్యత్ అఘాదంలో పడేసి అందరినీ వెన్నుపోటు పొడిచాడని దుయ్యబట్టారు. యథారాజా తథా మంత్రి అన్న చందంగా ఇక్కడ పలాస ప్రజలను మాజీ మంత్రి అప్పలరాజు వెన్నుపోటు ఇక్కడ ప్రజలు ఇంకా మరువలేదన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి



సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- పలాస

ఉద్యోగ కాలంలో ప్రజలకు అందించిన సేవలే చిరకాలం గుర్తింపునిస్తాయని పలువురు వక్తలు అన్నారు. ఆర్అండ్‌బి డిఇగా పనిచేసిన సాసుమాన రామినాయుడు ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు మండలంలోని గరుడఖండిలో గ్రామపెద్దలు ఆధ్వర్యాన బుధవారం అభినంధన సభ నిర్వహించారు. ఇందులో భాగంగా రామినాయుడు, మీనాకృష్ణ దంపతులకు దుశ్శాలువ కప్పి సన్మానించి మెమోంటోను అందజేశారు. రామినాయుడు తన పదవీ కాలంలో ఉద్యోగ పరంగా, వ్యక్తిగతంగా ఎంతో మందికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. నాడు ఆయన చేసిన సేవలే నేడు ఆయనకు ఇంతటి గుర్తింపును తెచ్చిపెట్టిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాసుమాన రామారావు, సాసుమాన విద్యాసాగర్, సాసుమాన చంద్రమౌళి, లఖినాన వెంకటాచలం, సాసుమాన వేణుగోపాలరావు, సాసుమాన జోగారావు, ఉప్పాడ రమేష్, దుంపల సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం...

రెండో రోజు మద్యం విక్రయాలపై నియంత్రణ

ప్రజాశక్తి- కవిటి

సిండికేటు'గాళ్లు బరితెగించారు. రోజంతా కష్టపడి ఒక చుక్క తాగేందుకు వస్తున్న మందుబాబుల జేబుకు కన్నం వేస్తున్నారు. ఇప్పటికే రూ.99 రకం మద్యం విక్రయాలు నిలిపివేయగా మండల కేంద్రంలో రెండో రోజు కూడా రూ.160ల కంటే తక్కువ రేటు ఉన్న మద్యం విక్రయాలు జరపలేదు. మండలంలో ఉన్న మరికొన్ని దుకాణాల్లో కూడా ఎంఆర్‌పి కంటే రూ.పది ఎక్కువ చేసి విక్రయాలు సాగుతున్నాయి. దీంతో కొంతమంది తిట్టుకుంటూ వెనుదిరిగితే మరికొంతమంది అదనపు డబ్బులు చెల్లించి మద్యం కొనుగోలు చేశారు. రూ.120, రూ.130, రూ.140లకు చెందిన మద్యం దుకాణంలో ఉన్నా వినియోగదారులకు ఇవ్వకపోవడంతో షాపులో ఉన్న సిబ్బందికి తలనొప్పిగా మారుతోంది. చాలా మంది మందుబాబులు తాము కోరిన మద్యం ఇవ్వకపోవడంతో సదరు సిబ్బందితో వాగ్వివాదానికి దిగుతున్నారు.

అంతా మనవారే

మద్యం అమ్మకాలపై నియంత్రణపై ప్రజాశక్తిలో కథనం రావడంతో కొంతమంది దుకాణందారులు ఆందోళనకు గురయ్యారు. ఇక నుంచి రూ.120, రూ.130, రూ.140 రకాలకు చెందిన మద్యం విక్రయిస్తే మంచిదని అనుకున్నారు. కానీ, సదరు సిండికేట్ పెద్ద ఎవ్వరూ ఆందోళన పడొద్దని, అన్ని శాఖలు తమ ఆధీనంలోనే ఉన్నాయని సెలవిచ్చినట్లు తెలుస్తోంది. మనం చెప్పిందే రేటు, అమ్మిందే మందు ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ రూ.160ల కంటే తక్కువ రేటు మద్యం విక్రయాలు నిలిపివేయాలని హుకుం జారీ చేశారు. దీంతో చేసేది లేక సదరు సిబ్బంది రెండో రోజు కూడా రూ.160ల కంటే తక్కువ రేటు ఉన్న మద్యం విక్రయాలు నిలిపివేశారు. అదే సమయంలో రూ.160 కంటే తక్కువ రేటు మద్యం సీసాలు అదనపు ధరకు బెల్టు షాపులకు విక్రయించడం విశేషం. మరోవైపు ఇంత జరుగుతున్నా నియోజకవర్గంలో ఉన్న ఎక్సైజ్‌శాఖ గమ్మున ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

చర్యలు తప్పవు

సరుకు దుకాణంలో ఉండి విక్రయించకపోతే చర్యలు తప్పవు. రూ.99 రకం మద్యం సరఫరా తక్కువగా ఉంది. కానీ మిగతా రకాల మద్యం అందుబాటులో ఉంది. దీనిపై తనిఖీలు నిర్వహించి, మద్యం విక్రయాలపై నియంత్రణ చేస్తున్న సదరు దుకాణాలపై చర్యలు తీసుకుంటాం.

- రామచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ శాఖ



కవిటి : బహుమతులు అందిస్తున్న రాజేష్

ఘనంగా జనసేన వేడుకలు

కవిటి: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ ఆధ్వర్యాన కవిటి కళ్యాణి పాఠశాల ప్రాంగణంలో వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. సాయం సంధ్యా సమయంలో దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో చీకటి కృష్ణయ్య, ప్రశాంత్, బైపల్లి దాలయ్య, కిరణ్, పెద్దింటి రవీంద్ర వర్ధన్, వెంకట్, ఉమాపతి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆధ్వర్యాన మహిళలతో రంగవల్లి పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గురు విజేతలకు బహుమత్లిలు, పార్టీ పోస్టర్‌తో కూడిన మెమోంటోలు అందజేశారు. జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధనరెడ్డి, మండల అధ్యక్షులు దుర్గాసి నీలావేణి, కంచిలి మండలం అధ్యక్షులు డొక్కరి ఈశ్వర్, శారద, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూగాన దివాకర్, మున్సిపాలిటీ ఇన్‌ఛార్జీలు దాసరి శేఖర్, రోకళ్ల భాస్కర్, కర్రి నాగరాజు, కలియ గౌడో, రుక్మాంధర్ పాల్గొన్నారు.

ఆమదాలవలస: కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళలకు భారీ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ పేడాడ సూరపు నాయుడు, జనసేన మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, ఎలకల రమణ, జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



ఆమదాలవలస : ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న రామ్మోహనరావు

శ్రీకాకుళం సిటీ: పట్టణంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ ప్రాంగణంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పండగ నిర్వహించారు. జనసేన శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ పర్యవేక్షణలో నాయకులు కొండా ఉదయ్ శంకర్, గురు ప్రసాద్ గౌడ్‌లు కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో జనసేన నాయకులు దానేటి శ్రీధర్ పాల్గొన్నారు. మహిళకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.